రైతుల ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తాం

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడ్, అక్టోబర్ 27: రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలోని ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, పీఏసీఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి, మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవరెడ్డి, నాంపల్లి సివిల్ సప్లయ్ గిర్దావర్ రావుల సైదులుగౌడ్, మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● భువనగిరి ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి

సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎంపీ కిణ్‌కుమార్‌రెడ్డి, పక్కన ఎమ్మెల్యేలు మందుల సామేల్, వేముల వీరేశం

శాలిగౌరారం, అక్టోబర్ 27 : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని, అందుకోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధంగా ఉందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మూసీ పునరుజ్జీవ, ప్రక్షాళన కార్యక్రమంపై ఆదివారం మండలంలోని గురజాల గ్రామ శివారులో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ రైతుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో మూసీని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. మూసీ నీరు పూర్తిగా కలుషితం కావడంతో సాగు, తాగునీటికి పనికి రాకుండా పోయిందన్నారు. దానిని ప్రక్షాళన చేసి ప్రజలకు ఉపయోగపడేలా చేస్తామన్నారు. అంతకు ముందు గురజాల-మానాయికుంట బ్రిడ్జిపై భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జరిగింది. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, నాయకులు కందాల సమరంరెడ్డి, దండ అశోక్‌రెడ్డి, ఎర్ర చైతన్య, వడ్లకొండ పరమేశ్, పుల్లూరి దేవేందర్, నోముల జనార్దన్, భూపతి అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.

హక్కుల సాధనకు నిరంతర పోరాటం

● టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి

కొత్తగా ఎన్నికైన టీఎన్‌జీఓ నియోజకవర్గ కార్యవర్గం

నకిరేకల్, అక్టోబర్ 27 : జిల్లాలో సంఘాన్ని బలోపేతం చేయడం కోసం తాలుకా స్థాయిల్లో కార్యవర్గాలను ఎన్నుకుంటున్నామని, రాబోయే రోజులల్లో హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు నాగిళ్ల మురళి అన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ యూనియన్ కార్యవర్గాన్ని ఆదివారం నకిరేకల్ పట్టణంలోని రిటైర్డ్ ఎంప్లాయీస్ కార్యాలయంలో జరిగిన సంఘం సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నకిరేకల్ అధ్యక్షుడిగా ఎ.నరేశ్, కార్యదర్శిగా కె.యాదగిరి, కోశాధికారిగా సౌజన్యతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. కొత్త కార్యవర్గాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు సన్మానించారు. సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్‌రెడ్డి, సంఘం బాధ్యులు డీఐ రాజు, లక్ష్మ య్య, భాస్కర్, గామయ్య, వెంకట్‌రెడ్డి, శ్రీ ను, దుర్గయ్య, అజీమ్, రాజశేఖర్, జాని, జహంగీర్, ఖాసిమ్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

స్నేహితుల కుటుంబాలకు పూర్వ విద్యార్థుల సాయం

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న పూర్వ విద్యార్థులు

శాలిగౌరారం, అక్టోబర్ 27 : మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన చిర్రబోయిన మల్లయ్య, మొలుగూరి ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వారి స్నేహితులు(శాలిగౌరారం జడ్పీహెచ్‌ఎస్‌లో 2000-01టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు) ఆదివారం గ్రామానికి వెళ్లి తమ స్నేహితుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కో కుటుంబానికి రూ.30వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గౌర వీరయ్య, వాడపల్లి శివరాజు, చెలకాని లింగమల్లు, అంజయ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నకిరేకల్, అక్టోబర్ 27 : మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన కందికంటి అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు ఆదివారం గ్రామానికి వెళ్లి అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్లు బచ్చుపల్లి భుజంగరావు, గొడ్డేటి సైదులు, మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, ఎస్ఎంపీ చైర్మన్ గునగంటి సురేశ్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

దేవరకొండరూరల్, అక్టోబర్ 27: మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పిల్లి అనిల్ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గ్రామానికి వెళ్లి అనిల్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం అనిల్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, నాయకులు జైహింద్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, బాలు, తులసీరాం, జంగయ్య, శ్రీను పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
NLG-NT-98842

పేరు మరియు అడ్రస్ మార్పు
MOHAMMED APSAR (పాతపేరు) SSC Marks List నివాసం ఇంటి నెం.11-80/2, క్రాంతి నగర్, ఆలేరు, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ 508101 ద్వారా అని నా యొక్క పేరు మరియు చిరునామాను MOHD APSAR (NEW NAME) (ఆధార్ కార్డు) S/O. MOHD. YAKUB ALI.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జ్యోతి వెలిగించి క్రీడా పోటీలను ప్రాంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ రూరల్,అక్టోబర్ 27 : రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నదని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లోగల దామరచర్ల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్-19, అండర్-14 విభాగాల స్థాయి క్రీడాపోటీలను ఆదివారం ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా, చదువుతో పాటు క్రీడల్లోనూ వారిని ప్రోత్సహించాలని సూచించారు. రాష్ట్రంలో రూ.2వేల కోట్లతో క్రీడా యూనివర్సిటీని నెలకొల్పేందుకు క్యాబినేట్ ఇటీవల తీర్మానించిందని తెలిపారు. అనంతరం జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. క్రీడా కారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే వాలీబాల్ పోటీని ప్రారంభించారు. కార్యక్రమంలో గురుకుల జిల్లా ఆర్‌సీఓ పద్మ, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమాదేవి, క్రీడల ఇన్‌చార్జి వి.రజిత, వివిధ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు

కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయాలి : సీపీఎం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ మహాసభ కొప్పు శ్రవణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు. తమది ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా ఇవ్వలేదని, గృహలక్ష్మి, గృహజ్యోతి అందరికీ అందడం లేదని చెప్పారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి చెరువులకు నీరు అందించాలని కోరారు. పట్టణంలోని పరిశ్రమల్లో 80 శాతం ఉద్యోగాలు స్థానిక యువతకే ఇవ్వాలని, మండల కేంద్రంలో రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, కుమ్మరి శంకర్, అర్థం శ్రీను, నరేశ్, కృష్ణ, వేణు, దుర్గయ్య, సైదులు, మారయ్య, అశోక్, సుగ్రీవులు పాల్గొన్నారు.

నవంబర్ 3న ధర్మసమాజ్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

హాలియాలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఎస్పీ నాయకులు

హాలియా, అక్టోబర్27: ధర్మ సమాజ్‌పార్టీ ఆవిర్భవించి ఏడాది పూర్తయిన సందర్భంగా నవంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించే పార్టీ కార్యకర్తల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. దీనికి సంబంధించిన కరపత్రాలను ఆదివారం హాలియాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు. రాష్ట్రంలో ఉచిత విద్య, వైద్యం, ఉపాధి కోసం ధర్మసమాజ్ పార్టీ ధర్మయుద్ధం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ రాష్ట్ర నాయకులు తలారి రాంబాబు, మామిడి రవి, గోవర్దన్, వంశీ, రాజు, సురేశ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం

● సీపీఎం జిల్లా నాయకురాలు పాలడుగు ప్రభావతి

సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు ప్రభావతి

గుర్రంపోడ్, అక్టోబర్ 27: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు. ఆదివారం గుర్రంపోడులో నిర్వహించిన పార్టీ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమయ్యాయన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడుస్తూ పాలన కేంద్రీకరణ దిశగా అడుగులు వేస్తుందన్నారు. ఈ విషయంలో ప్రాంతీయ పార్టీలు మేలుకొనకపోతే భవిష్యత్ పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అనంతరం సీపీఎం మండల కార్యదర్శిగా వనమాల కామేశ్వరిని మరోమారు ఎన్నుకున్నారు. సమావేశంలో నాయకులు బచ్చనబోయిన శివ, గుండెబోయిన మల్లయ్య, ముడుసు లాలయ్య, తగుల్లా ఈదయ్య, సర్వయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలర్ స్కేటింగ్‌లో శతమన్యుకు బంగారు పతకం

పతకంతో శతమన్యు

మిర్యాలగూడ టౌన్, అక్టోబర్ 27: హైదరాబాద్‌లోని జీఆర్ఎస్ అకాడమి వారు ఆదివారం నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన బట్టు శతమన్యు బంగారు పతకం సాధించాడు. హైదరాబాద్ కూకట్‌పల్లిలో నిర్వహించిన అంతర్ పాఠశాలల పోటీల్లో 9 ఏండ్ల వయస్సు లోపు విభాగంలో మొదటి స్థానం సాధించాడు. పట్టణానికి చెందిన వైద్యురాలు డాక్టర్ రమాదేవి, న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లు కుమారుడైన శతమన్యు పట్టణంలోని విశ్వభారతి పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. బంగారు పతకం సాధించిన శతమన్యును పలువురు అభినందించారు.

జాతీయ స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో శశాంక్ ప్రతిభ

శశాంక్‌ను సన్మానిస్తున్న మున్నూరుకాపు కుల పెద్దలు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ, అక్టోబర్ 27: చెన్నైలో జరిగిన అండర్-15 జాతీయస్థాయి బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ పోటీల విజేతగా పట్టణానికి చెందిన వనమాల శశాంక్ నిలిచాడు. ఆదివారం స్థానిక డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో శశాంక్‌ను మున్నూరుకాపు కుల పెద్దలు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శాలువాలతో సన్మానించి రూ.25వేల నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. కార్యక్రమంలో ఎన్‌డీబీఏ, ఎంబీఏ, మున్నూరు కాపు కుల పెద్దలు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

అదుపుతప్పి టిప్పర్ బోల్తా

విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బోల్తాపడిన టిప్పర్

మర్రిగూడ, అక్టోబర్ 27 : మండల కేంద్రంలోని చౌరస్తాలో శనివారం రాత్రి టిప్పర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రాంరెడ్డిపల్లి నుంచి మర్రిగూడ మీదుగా నాంపల్లివైపు వెళ్తున్న టిప్పర్ ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించబోయి అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న 133/11కేవీ విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టి బోల్తాపడింది. దాంతో స్తంభాలు విరిగి వైర్లు తెగిపడ్డాయి. అక్కడే ఉన్న పండ్లబండి, డబ్బాలు ధ్వంసమయ్యాయి. అదే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది. మండలకేంద్రంతో పాటు రాజపేటతండా, వట్టిపల్లి గ్రామాలకు రాత్రి నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఆదివారం విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ ఘటనలో టిప్పర్ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. విద్యుత్ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగారెడ్డి తెలిపారు.

ఆటో పల్టీకొట్టి వృద్ధుడి మృతి

నిడమనూరు, అక్టోబరు 27 : మూలమలుపు వద్ద ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టగా వృద్ధుడు మృతి చెందాడు. ఈ ఘటన ముకుందాపురం వద్ద శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాసునూరి పాపయ్య(60) త్రిపురారం మండలం కొణతాలపల్లిలోని తన పొలానికి ఉదయం వెళ్లాడు. పొలం పనులు పూర్తి చేసుకొని సాయంత్రం తిరిగి సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు ముకుందాపురం వద్ద ఆటో ఎక్కి డ్రైవర్‌కు ఎడమ పక్కన కూర్చున్నాడు. ముదిమాణిక్యం మేజర్ కాల్వ మూలమలుపు వద్ద ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టింది. దాంతో పాపయ్య తలకు తీవ్ర గాయం కావడంతో అపస్మారక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు 108 వాహనంలో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే పాపయ్య మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి బావ వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

నిడమనూరు, అక్టోబర్ 27 : ఉరేసుకొని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం వడ్డెరిగూడెంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం చిల్లపల్లికి చెందిన గోగుల వెంకన్న రెండో కుమార్తె హేమాక్షి (19)ని వడ్డెరిగూడెం గ్రామానికి చెందిన తన మేన ల్లుడు కుంచం మహేశ్‌కు ఇచ్చి ఈ ఏడాది ఏప్రిల్‌లో వివాహం చేశాడు. శనివారం ఉదయం భర్త మహేశ్, అత్త లక్ష్మమ్మ, మరిది శేఖర్ త్రిపురారం మండలం అన్నారావు క్యాంపులో బంధువుల ఇంటికి వెళ్లగా హేమాక్షి ఇంట్లో ఒంటరిగా ఉంది. భర్త, అత్త, మరిది మధ్యాహ్నం తిరిగి ఇంటికి వచ్చేసరికి గేటు, ఇంటి తలుపులు మూసి ఉన్నాయి. ఎంత పిలిచినా పలుకక పోవడంతో మహేశ్ గోడ దూకి వెళ్లి చూడగా ఆమె తన బెడ్రూంలో ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమెను కిందకు దింపి స్థానిక వైద్యుడిని పిలిపించగా పరీక్షించిన వైద్యుడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. హేమాక్షి సోదరి శృతి కూడా రెండు నెలల క్రితం తన ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. గోగుల వెంకన్న తన కుమార్తె హేమాక్షి మృతి పట్ల అనుమానాలున్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నిడమనూరు ఎస్ఐ జె. గోపాల్‌రావు తెలిపారు.

3న మిర్యాలగూడలో బీసీ గర్జన సభ

వేములపల్లి, అక్టోబర్ 27: వచ్చే నెల 3న మిర్యాలగూడలో నిర్వహించే బీసీ గర్జన సభకు బీసీలందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని వేములపల్లి మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు కోరారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీసీల హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. బీసీ గర్జన సభకు ఎమ్మెల్సీ మల్లన్న, ఆర్.కృష్ణయ్య రానున్నట్లు పేర్కొన్నారు.

30న స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ సమావేశం

డీఈఓ భిక్షపతి

రామగిరి, అక్టోబర్ 27: స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌పై సైన్స్ ఉపాధ్యాయులకు ఈ నెల 30న జూమ్ మీటింగ్ ఉంటుందని డీఈఓ భిక్షపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ నీతిఆయోగ్ న్యూఢిల్లీ, పాఠశాల విద్యాశాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంలో అందరూ పాల్గొని కొత్త ప్రాజెక్టులు తయారు చేయాలని సూచించారు. ఉపాధ్యాయులతోపాటు 6 నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు కూడా కార్యక్రమంలో పాల్గొనవచ్చని వెల్లడించారు. పూర్తి వివరాలకు జిల్లా సైన్స్ అధికారి వనం లక్ష్మీపతి, సెల్ 9848578845ను సంప్రదించాలని కోరారు.

పెంటమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జడ్పీ మాజీ వైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

మాజీ ఎంపీటీసీకి బండ పరామర్శ

నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 : మండలంలోని నక్కలపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ చీనేటి సత్తయ్య తల్లి పెంటమ్మ ఇటీవల మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి పెంటమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ కనుకు అంజయ్య, మాజీ సర్పంచ్ ఈద మాధవీనర్సింహ, నాయకులు జగన్మోహన్‌రెడ్డి ఉన్నారు.

కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 27 : మహిళలు కుట్టు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. పట్టణ కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధితో ఆర్థిక పరిపుష్టి సాధించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భూ సర్వే

కోనేటిపురంలో సర్వే చేస్తున్న అధికారులు

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 27: రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్న కొత్త రెవెన్యూ చట్టం కోసం మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని అధికారులు నిర్వహిస్తున్న భూముల సర్వే ఆదివారం కొనసాగింది. మండలంలోని కోనేటిపురం గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను జిల్లా ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్ పరిశీలించారు. రైతులు తమ పొలాల వద్దకు వచ్చే అధికారులకు తగిన పత్రాలు చూపించి సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట సర్వేయర్లు వేణుగోపాల్‌రెడ్డి, రమణయ్య, నాగసాయి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

మండల స్వామి మృతి సాహిత్యానికి తీరని లోటు

● ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి

స్మృతి కవిత్వం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, రచయితలు, కవులు

రామగిరి, అక్టోబర్ 27: కవి, రచయిత, ఉపాధ్యాయులు మండల స్వామి మృతి తెలుగు సాహిత్యానికి తీరనిలోటని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అల్గుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. స్వామిపై రాసిన స్మృతి కవిత్వం, వ్యాసాలతో కూడిన స్నేహపరిమళం అనే పుస్తకాన్ని ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండల స్వామి రచనలు ప్రజాచైతన్యానికి దోహదం చేశాయని కొనియాడారు. కార్యక్రమంలో ప్రముఖ సాహితీ వేత్త ఏనుగు నరసింహారెడ్డి, కవులు, రచయితలు తండు కృష్ణకౌండిన్య, సుంకిరెడ్డి నారాయణరెడ్డి, మునాస్‌వెంకట్, సాగర్ల సత్తయ్య, బండారు శంకర్, నకిరేకంటి శ్రీనయ్య, శ్రీకళ రామమూర్తి, పెరుమాళ్ల ఆనంద్, యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం పాల్గొన్నారు.

సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు

నకిరేకల్, అక్టోబర్ 27 : లోక కల్యాణార్థం సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో పట్టణంలోని సత్యసాయి మందిరంలో నిర్వహించే దేవతామూర్తుల కల్యాణ వేడుకల్లో భాగంగా ఆదివారం సువర్చలా హనుమత్కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితా శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ప్రభాతసేవ, వేదపారాయణ, తరంగములు, త్యాగరాజ కీర్తనలు, సూర్య నమస్కారాములు నిర్వహించారు. సోమవారం పార్వతీ పరమేశ్వర కల్యాణం జరుగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల్లో సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు దేవరశెట్టి శ్రీనివాసులు, మందిరం అధ్యక్షుడు గర్రె శ్రీనివాస్, సత్యసాయి సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకట్రావ్, మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్ పాల్గొన్నారు.

రైతును కొట్టిన ఏఎస్ఐ కోటిసింగ్‌కు మెమో

మునుగోడు, అక్టోబర్ 27 : నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రానికి చెందిన రైతు కొమ్ము ముత్యాలుపై ఏఎస్ఐ కోటిసింగ్ చేయిచేసుకున్న ఘటనపై ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదివారం విచారణకు ఆదేశించారు. నల్లగొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డిని విచారణ అధికారిగా నియమించారు. ఈ విషయమై విచారణ చేపట్టిన డీఎస్పీ ఏఎస్ఐ కోటిసింగ్‌కు చార్జ్ మెమో జారీ చేశారు.

##